ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 16 అక్టోబరు, 2025 పేజీలు :06

## పేకాటపై ఉక్కుపాదం భూపాలపల్లి టాస్క్ ఫోర్స్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా ఎస్పికిరణ్ ఖరే, ఐపీఎస్ ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ బృందంతో కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిచర్ల అటవీ ప్రాంతంలో దాడిని నిర్వహించడం జరిగింది. నమ్మదగిన సమాచారం ఆధారంగా జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.50,500/ నగదు, 10 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులు, స్వాధీనం చేసుకున్న వస్తువులు కొయ్యూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతింటున్నాయి. ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో చెడు మార్గాలను ఎంచుకోవడం ఆందోళనకరం. కష్టపడి సంపాదించినదే నిలుస్తుంది. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని కోరారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసమే 'సంఘటన్ సృజన్ అభియాన్'

**ప్రజాపక్షం/తొర్రూరు :** అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ముందుకు వెళ్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసమే సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమమని ఏఐసీసీ పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ పరిశీలకులు ఎండి.అవేజ్, శ్రీకాంత్ యాదవ్, నాగులూరి అరుణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమాన్ని టీపీసీసీ ఆదేశాల మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ పరిశీలకులు ఎండి.అవేజ్, శ్రీకాంత్‌యాదవ్, నాగులూరి అరుణ్‌కుమార్‌గౌడ్, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ ప్రజలలో నుండి ప్రజా నాయకులను ఎంపిక చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతీ జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నా రు. ప్రతీ నాయకుడితో వ్యక్తిగతంగా చర్చించి వారి అభిప్రాయాలను ఎఐసిసి, టిపిసిసికి పంపుతామని తెలిపారు.





**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం : ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరం కృషి చేద్దామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసులో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక అని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసే దిశగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని చెప్పారు. అనంతరం దరఖాస్తు ఫారంను విడుదల చేసి ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులకు అందజేశారు. అనంతరం జిల్లాస్థాయి నాయకులతో వ్యక్తిగతం అభిప్రాయాలను సేకరించారు. సేకరించిన అభిప్రాయాలను టీపీసీసీకి అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండలం, పట్టణం, పెద్దవంగర మండలాల ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళ బ్లాక్ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా మధ్యాహ్న భోజనం...



### * మెనూ పట్టింపు లేదు...అధికారుల భయమూ లేదు..* విద్యార్థులకు నాణ్యతలేని భోజనం.. * ఉద్యోగి సస్పెండ్ అయినా తీరుమారట్లే...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కామన్ మెనూ తప్పనిసరిగా పాటించి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాల్సిన ఉపాధ్యా యులు ,పట్టింపు లేకుండా విద్యార్థులకు నాణ్యతలేని భోజనం అందించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జిల్లాలో కలెక్టర్ పర్యటించి మెనూ పాటించలేదని ఒక ఉపాధ్యాయురాలును సస్పెండ్ చేసినా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల తీరు మారటం లేదు. సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలోని ప్రైమరీ,ఉన్నత పాఠశాలలో నామమాత్రంగా మెనూ పాటిస్తూ విద్యార్థులకు నాణ్యతలేని మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మార్కెట్లో కూరగాయల ధరలు విపరీతంగాపెరిగా యని,మెస్ చార్జీలు రాకమూడునెలలు అవుతుందని మధ్యాహ్న భోజనాన్ని వండే వారు సమాధానమిస్తున్నారని విద్యార్థుల తల్లి దండ్రులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజనంలో కొన్ని సార్లు నీళ్ల చారు, నాసిరకం గుడ్లు, ముక్కిపోయిన పప్పులు వినియోగిస్తున్నారని అవి తినలేక పోతున్నామ ని విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ ఉన్నప్పటికీ ఎండలో నిలబెట్టి భోజనం వడ్డిస్తునా న్నరని ,డైనింగ్ హాలును స్టోర్‌రూంగా మార్చినట్లు ఆరోపణలున్నాయి. ఉపాధ్యాయులను వివరణ కోరగా ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండేవారు అకడమిక్ ప్రారంభం నుండే లేరని ప్రైమరీ పాఠశాలలో వండేవారితోనే సర్దుకుపోతున్నామని అన్నారు. కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా జిల్లాలో పర్యటిస్తూ విద్యార్థుల బాగోగులు చూసుకుంటున్నా కొన్ని పాఠశాలల తీరు మారకపోవడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రిజర్వేషన్ల సాధన కోసం రాస్తారోకో




**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** బిసి రిజర్వేషన్ల సాధన కోసం బుదవారం వర్దన్నపేట మండలంలోని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వర్ధన్నపేట ప్రధాన రహదారి పై అంబేత్కర్ సెంటర్లో రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు పనాస ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి సోదరులు మరో స్వతంత్ర పోరాటానికి సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. బిసి ల ను పాలకులందరూ పదే పదే మోసం చేస్తున్నారని 56 శాతం పైగా ఉన్న బిసి లకు కేవలం విద్యా ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషనను అమలు చేస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. ఐదు శాతం కూడా లేని అగ్రమర్ణాలకు 10 శాతం ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా రిజర్వేషన్లను ఇస్తు మోడీ ప్రభుత్వం బిసిలను ఎందుకు పట్టించు కోవట్లేదని నిలదీశారు. కేద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జనగణన . కులగనన చేసి బిసి లకు దామాషా పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు చట్టసభలతో పాటు విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ల్యాదెల్ల శరత్, బొట్ల శ్రీనివాస్, ఆరెల్లి ప్రభాకర్, మండల సిపిఐ సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి సాయిలు ,నాయకులు లొంక ఐలయ్య, చెక గణేష్,ఆరెల్లి యాకయ్య,ఐలపాక నావాబు,పెద్దపులి ఎల్లయ్య, పోచంపెల్లి ఎల్లయ్య,మెరుగు ఆనందం, కొండేటి రామకృష్ణ, తదితర నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో బైక్ ఢీ ఇద్దరికి గాయాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**ఆటో, బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో చోటుచేస్తుంది. రామయంపేట నుంచి వస్తున్న బైక్ ను ఆటో ఢీ కొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న ఫారెస్ట్ అధికారి మహేష్, ఎంపీడీవో కార్యాలయ ఆపరేటర్ శ్రీనివాస్ గౌడ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బత్తుల రేణుక, ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కలచ్చు గారి రాజిరెడ్డి, మృతురాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మంగలి లక్ష్మణ్, బాస రాములు, గజం రాజు, రవీందర్ రెడ్డి, డీలర్ రాజు, మేకలరాజు, ఉషన్న శంకర్, బత్తుల రాజు, భూరాని లక్ష్మీ నర్స్, కుంచలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రానికి చెందిన విభూతి జ్యోతి (40) గత రెండు రోజుల క్రితం మనస్థాపంతో ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. నిరుపేద కుటుంబమైన వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఆయన సన్నిహితుల ద్వారా మృతు రాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్, సామల మహేష్, పెద్ద పైడి రాజిరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంపేట్ :**నిజాంపేట మండలంలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగడుతూ బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలని భాకీ కార్డుల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల పాలనలో 6 గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పనగుల్ల మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి రవీందర్, యాదగిరి, నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శిగా మల్లేష్



**ప్రజాపక్షం/నర్సంపేట:** తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి గా నర్సంపేట మండలంలోని మాధన్నపేట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లేష్‌ను నియమించారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా తడిగొప్పుల మల్లేష్‌కి నియామక పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా తడిగొప్పుల మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందని, తెలంగాణ జాగృతి భవిష్యత్ కార్యచరణలో జాగృతి కార్యక్రమాలను రాష్ట్ర నలుమూలల వ్యాప్తి చేయడంతో పాటుగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు, విద్యార్థులకు, యువకులకు, మహిళల పక్షాన నిలబడి తన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ అమరుల ఆశయాలకు అంకితమై రాష్ట్ర అభ్యున్నతికి కృషి చేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా నూతన బాధ్యతలో నియమింపబడిన నేను సంస్థ యొక్క ఆశయాలకు అంకితమై తెలంగాణ యువత సర్వతో ముఖ వికాసానికి కృషి చేస్తానని సమాజ నిర్మాణంలో యువత కీలకంగా ఉండి సమసమాజ నిర్మాణ పథంలో మార్గదర్శకులుగా ముందు నడుస్తానని తెలిపారు.తెలంగాణ జాగృతి సంస్థ తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్‌కి, తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, మల్లేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో గమ్యంవైపు సాగాలి

### మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్



**ప్రజాపక్షం/నర్సంపేట :** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో నిరంతర కృషితో తాము నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరు కోవాలని మోట్వే షనల్ స్పీకర్, సైకాలాజిస్ట్ కజాంపురం దా మోదర్ అన్నారు. నర్సంపేటలోని ప్రభుత్వ బా లికల జూనియర్ కళాశాలలో సీనియర్ సిటి జన్స్ వెల్ఫేర్ అసో సియేషన్ హనుమకొండ వా రు ఏర్పాటు చేసిన సామాజిక సంస్కార విద్యా వికాస ప్రేరణ కార్యక్రమంలో దామోదర్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు ఇం టర్మీడియట్ స్థాయి అత్యంత కీలకమైనదని, అనేక ఉదే ్వగాలతో సాగే దశలో తమ ఆలోచనలను ఉన్నత స్థితివైపు మరల్చాలని అన్నారు. ఆలోచనలు ఉన్నతంగా ఉన్నపుడే భవిష్యత్తు ఉన్నంతంగా ఉంటుందని, అందుకోసం సమా జాన్ని ఉన్నత స్థితికి తీసుకొచ్చిన అనేకమంది గొప్ప గొప్ప శాస్త్రవేత్తల, తత్వవేత్తల జీవితాలను అధ్యయనం చేసి, ప్రేరణ పొందాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని తమకిష్టమైన రంగంలో ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని తదను గుణంగా కృషిచే యాలని అన్నారు. ముఖ్య ంగా తమ దైనందిన అలవాట్లను గమ్యాని కనుగుణంగా మార్చుకోవాలని సూ చించా రు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె. సువర్ణ, సంస్థ కార్యదర్శి తేరాల యు గంధర్, మహిళా సంఘ ప్రతినిధి గుర్రం అ రుణ, నర్సంపేట విని యోగ దారుల మండలి ప్రతి నిధు లు పెరుమాండ్ల కుమార్ రెడ్డి, పెండ్యా ల సురేంద ర్,కళాశాల లెక్చరర్స్ ఎన్. సోమ నారాయణ, కె. మణిపా ల్ రెడ్డి, ఎమ్. చం ద్రకళ, డి. రజిత, ఎమ్. సు స్మిత, సిహె చ్ రమేష్, సిహెచ్. చంద్రకళ, ఆర్ వెంకట్ రెడ్డి విద్యా ర్థినిలు పాల్గొన్నారు.

## వామపక్ష ఉద్యకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### వామపక్ష నేతల డిమాండ్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**నల్ల చట్టాలు రద్దు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ నాడు వామపక్ష పార్టీలు చేసిన ఆందోళన లో భాగంగా నేడు వామపక్ష నేతలు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బి విజయ సారథి సాధుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని అయిలయ్య నువ్వు మాట్లాడుతూ నాడు పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా వామపక్ష ఉద్యమకారులపై కేసులు పెట్టిందని విమర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ ఉద్యమం చేస్తే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ కేసులు పెట్టించాడని బగ్గుమన్నారు. పోరాటాల ఫలితంగానే ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైందని, నల్ల చట్టాలు రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వాపక్ష పార్టీలు ఉద్యమిస్తే రైతులకు మోడీ క్షమాపణ చెప్పాడని ఇది వామపక్షాల విజయమని, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వామపక్ష ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేసే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన వారిలో బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, ఆకుల రాజు, గుణగంటి రాజన్న, పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వరిపల్లి వెంకన్న, చొప్పరి శేఖర్, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, మదర్, తండ మాధవి, కనకం నాగయ్య, శ్రీలత, రమాదేవి, ఆలకుంట్ల సాయిలు, గౌని ఎంకన్న, హేమా నాయక్, గుజ్జు దేవేందర్ తదితరులు హాజరయ్యారు.

## గూడూరులో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో దివంగత మాజీ రాష్ట్రపతి ప్రముఖ అంతరిక్ష శా స్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం 94 జయంతి వేడుకలు అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి .ఈసందర్బంగా బుధవారం ఉదయం గూడూరు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. అక్కడ నుండి స్థానిక ప్రభుత్వ ప్రవేటు ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణి చేయగా జయంతి వేడకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గోన్న గూడూరు సిఐ సూర్యప్రకాశ్ ఈసందర్భంగా మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవలు ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ కలాం అసోసియేషన్ సభ్యులు మూయబోయిన వెంకన్న ముక్తవరం సత్యనారాయణ ఊకే లక్ష్మి య్య మండల వెంకటేశ్వర్లు వీరన్న ప్రభాకర్ శ్రీనువాస్ సభ్యులు పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భదారణ పాడి రైతులకు మేలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కృత్రిమ గర్భదారణతో పాడి రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వెంకటకయ్యఅన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి అధికారి ప్రభాకర్‌తో కలసి మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన జాతీయ ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. పశువులలోమండలంలోనిగుండ్లపల్లి గ్రామాంలో జాతీయ నుంచి గాలికుంటుటీకాల కార్యక్రమాన్ని బుధవారం ఎంతకు గాలింకుటు నరవవ ణటీకా కార్యక్రమాన్ని బుధవారం ఆయన పారంభించారు. పశువులలో గర్భకోశ వ్యాదుల చికిత్స శిభిరాన్ని కూడా ఏర్పాటు యగా రైతులను ఉద్దేశిబచి డాక్టర్ వెంకటయ్య మాట్లాడారు. రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 15వ నుంచి నవంబర్ 14 వరకు కార్యక్రమం ఉంటుందని, రైతులు కృత్రిమ గర్భదారణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏడీఏ జనార్ధన్‌రావు, శివ్వంపేట మండల పశువైద్యాధికారిని డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ పర్వీన్, పవన్, రమాదేవి, గోపాలమిత్ర, సూపర్‌వైజర్ మన్నెగల్ల సత్యనారాయణ, గోపాల్, వెంకట్ తదితరులు పాల్గొనానరు.

## డాక్టర్ బివి రాజు105వ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ పట్టణంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ పద్మభూషణ్, స్వర్గీయ బివి రాజు 105 జయంతి వేడుకలను, కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ హాజరై కళాశాలలో ఉన్న స్వర్గీయ బీవీ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ బివి రాజు స్థాపించిన విద్యాసంస్థలు నేడు మహావృక్షాలుగా మారి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ,అనాధ ఆశ్రమంలో వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు, ఏవోలు సురేష్, అశోక్ రెడ్డిపాల్గొన్నారు.

## రాష్టస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/పాపన్నపేట:**పాపన్నపేట జూనియర్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థి లోకేష్ ఎస్జీఎఫ్ క్రీడలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ తెలిపారు. పటాన్ చేర్ లో జరిగిన ఉమ్మడిజిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. మారుమూల గ్రామమైన కొడుపాకకు చెందిన లోకేష్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల సిబ్బంది తదితరులు విద్యార్థిని అభినందించారు.

## నీట మునిగి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**ప్రమాదవశత్తు మోటార్ పైపు సరిచేస్తూ మంజీర నదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుర్తివాడలో చోటుచేసుకుంది. ఎస్ఐసారా శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పక్రమొల్ల ఆబేద్ 53 గ్రామ శివారులో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంట ఎండిపోవడంతో మోటార్ సరి చేయడానికి గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి మంజీర నది ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ మోటర్ పైపు సరి చేస్తూ ఆబేద్ నీతమునిగాడు. ఎంతటికి పైకి రాకపోవడంతో అక్కడే ఉన్న మరో వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం సాయంత్రం మంజీరా నదిలో వెతికినప్పటికీ మృతదేహం ఆచూకీ దొరకలేదు. బుధవారం ఉదయం మరోసారి వెతకగా ఆబేదు మృతదేహం లభ్యమైనది. ఆబేద్ భార్య సహనాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎస్ఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

### ఎస్ఐ బి.సౌజన్య

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.బుధవారం మండల పరిధిలోని దాచారం క్రాస్ వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో నాకబంది నిర్వహించారు.ఈ సంధర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు,హెల్మెంట్,డ్రైవింగ్ లైసెన్సు లేరి వారికి చలానులు విధిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## ఐఐటీలో 'అశోక్ వేములపల్లి ప్లోర్' ప్రారంభం

**ప్రజాపక్షం/కంది :** కంది మండల పరిధిలోని ఐఐటి హైదరాబాద్ లో అశోక్ వేములపల్లి ఫ్లోర్ పేరిట కొత్త అంతస్తును బుధవారం ప్రారంభించారు. ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ అయిన ట్రైజియో వ్యవస్థాపకులు అశోక్ వేముల పల్లి సాంకేతిక పరిశ్రమ రంగంలో చేసిన సేవా స్ఫూర్తిని గౌరవిస్తూ ఈ కొత్త అంతస్తును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వేముల పల్లి కుటుంబ సభ్యుల్లో ఒకరైన సునీతా వేముల పల్లి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణకు ఈ అంతస్తు వేదిక కావాలని ,తన భర్త చూపిన స్ఫూర్తి విద్యార్థులకు మార్గదర్శక సహకారంతో పాటు పరిశ్రమ విద్యాసంస్థల మధ్య భవిష్యత్తు ఆవిష్కరణ పర్యావరణాల నిర్మాణంలో బాగస్వామ్యం కావాలని ఆకాంక్షిస్తూ అంకితం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ ఇది ఒక దానంగా తాము భావించడం లేదని విద్యార్థుల దృష్టి లక్ష్యాల సమ్మేళనం అన్నారు. పరిశ్రమ నాయకులు, విద్యాసంస్థలకు సాంకేతిక ఆవిష్కరణలను వేగవంతం చేయటంలో ఏలా సహకరించగలరో వేముల పల్లి కుటుంబం ఒక ఉదాహరణగా నిలుస్తోందన్నారు. అనంతరం పిఎస్ ఈ విభాగాదిపతి ప్రొపెసర్ అంటోని ప్రాంక్లిస్ మాట్లాడుతూ అశోక్ వేములపల్లి, ఫ్లోర్, మా విభాగ అభివృద్ధిలో ఒక కీలక మలుపులా నిలుస్తుందని ,ఈ సహకారం ఆధునిక ప్రయోగశాలలు సహకార స్థలాలు ఏర్పాటు చేయటానికి వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే కంప్యూటింగ్ పరిశోధనను ప్రొత్సహించడానికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు.

## జగదేవ్పూర్ ఎంఇఒ గా సైదులు

**ప్రజాపక్షం/జగదేవ్పూర్:** జగదేవ్పూర్ మండల విద్యాధికారిగా సైదులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఎంఇఒగా విధులు నిర్వహించిన మాధవ రెడ్డి ఇటీవల పదవి వీరమణ పొందడంతో ఆయన స్థానంలో జగదేవ్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు బాధ్యతలు స్వీకరించారు. మండల వనరుల కేంద్రంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎంఇఒను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## వారానికి మూడు సదరం క్యాంపులు

# ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** వారానికి మూడు రోజులు సదరం క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి వారానికి మూడు సార్లు సదరం క్యాంపు ఏర్పాటు చేసి ప్రతిరోజు 100 మందికి సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదు చేసి ధ్రువపత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ కు వచ్చే వికలాంగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వికలాంగుల సదరం క్యాంపులు ఎకో ప్రెండ్లీ విధానంలో నిర్వహించాలని తెలిపారు. సదరం క్యాంపులో పాల్గొనడానికి ఇప్పటి వరకు 1249 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెలలో 14,16,18,21,23,25,28,30 తేదిల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఈసందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంకా క్యాంపులు ఏర్పాటు చేసి పెండెన్సుని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా పెండింగ్లో ఉన్న అభ్యర్థులందరికి సదరం సేవలు అందించేలా క్యాంపులు ఏర్పాటు చేసి పూర్తి చేయడం జరుగుతుందని పేర్కోనారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి ,డి డబ్ల్యు ఓ లలిత కుమారి ,డిఎంఅండ్ హెచ్ఓ నాగనిర్మల జిజిహెచ్ సూపరింటెండెంట్ మురళీ కృష్ణ, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

**ప్రజాపక్షం/పటాన్చెరు :** గీతం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఈ నెల 10 నుండి 16వ తేది వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఇది ప్రపంచ మానసిక ఆరోగ్య విద్య అవగాహన ,సామాజిక వివక్షకు వ్యతిరేకంగా బలమైన వాదనను ప్రోత్సహించాలని ఆకాక్షించారు. మానసిక ఆరోగ్యం లేకుండా సంతోషకంగా ఉండలేరు అనే నినాదంతో ముఖ్యంగా సంక్షోబాల సమయంలో వ్యక్తుల మానిసిక శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యమని ,అది ప్రాణాలను కాపాడడమే గాక మానసిక దృడత్వాన్ని పెంపొందిస్తుందని వ్యక్తులు సమాజాలను బలపరుస్తుందని విశ్వసిస్తున్నారు. వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా మనస్తత్వ శాస్త్ర విద్యార్థులు ఓత్తిడి ఆదర్శ నిజమైన స్వీయ ఆందోళనను అర్ధం చేసుకోవడంపై ఆర్ట్ థెరపీ కార్యశాల కేరీర్ ఆరోగ్యం శ్రేయస్సు ,తెలివితేటలు, వ్యక్తిత్వం , సంబందాలపై మానిసిక స్థితిని పరిక్షించే మైండ్ క్విస్ట్ వివక్ష సంస్కృతి ,మనస్సును విప్పడం అతిథ్య ఉపన్యాసం,, ఓ సరదా స్కిట్ ఓపెన్ మైక్ వంటి పలు ముఖాముఖి ,సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీటితో పాటు రిజల్యూషన్, కృతజ్ఞతా చెట్టు బావోద్వేగాల బూత్ బయోమెడల్ ప్రెజెంటేషన్ లెటర్స్ టు యువర్ ఫ్యూచర్స్ సెల్స్ వంటివి కూడా నిర్వహించారు. అద్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి ప్రేరేపించడమే గాక రోజువారీ జీవితంలో స్వీయ సంరక్షణ బావోద్వేగ సమతుల్యత ,మానసిక



శ్రీయస్సు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చె ప్పారు. మానసిక ఆరోగ్యం గురించి చర్చించడంలో దాపరికం లేకుండా వ్యవహరించడం ,సహాయం కోరడానికి సంకోచించకూడదని ప్రజా అవగాహన ప్రయత్నాలు ము డిపడి ఉన్నాయని కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డాన్ హెల్తీ మైం డ్స్ వ్యవస్థాపకురాలు , డాక్టర్ దల్జీత్ కౌర్ అన్నారు. ఇం గ్లాడ్ యొక్క టైమ్ టు చేంజ్ ప్రచారం గురించి చెబుతూ మానసిక అనారోగ్యాన్ని ,బలహీనతగా భావించే సామాజిక పక్షపాతాలను ఎదుర్కొవడానికి స్వీయ కథలు, భాషా, సంస్కరణల ప్రాముఖ్యతను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సంస్కృతిని మానసిక శ్రేయస్సు కోసం వనరుగా చూడవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. అబిజ్ఞా చికిత్స అంతర్గత వివక్ష చూపకుండా ప్రతికూల అవగాహనలను సమర్థవంతంగా తగ్గించగలదని మానసిక వ్యాధి బారిన పడిన యువతకు మద్దతు ఇవ్వడానికి వివక్ష చూపని విధానాన్ని అందిస్తుందని డాక్టర్ కౌర్ తేల్చిచెప్పారు.

# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం

### రూ. 1.30 కోట్ల విలువ గల 260 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**ప్రజాపక్షం/మునిపల్లి :** జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం చేసినట్లు ,ఎస్ న్యాబ్ మునిపల్లి పోలీసుల సంయుక్తా ఆపరేషన్లో సుమారు 1.30 కోట్ల విలువ గల 260 కిలోల నిషేదిత ఎండు గంజాయి స్వాదీనం చేసుకున్నట్లు ఈ ఆపరేషన్లో నలుగురు అంతరాష్ట్ర అక్రమ రవాణాదారులు అరెస్ట్ బ్రీజ్ కార్ ( టీఎస్ఓ 7ఎఫ్‌పి0710 ) బోలెరో (ఓడిఓ4ఎల్ 8885) 4 మొబైల్ పోన్లు ,130 ప్యాకెట్ల గంజాయి రూ. 17, 500 నగదు చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు బుదవారంనాడు ఎస్పీ ఆదేశాను సారంగా కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్ ,మునిపల్లి ఎస్ఐ రాజీవ్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు సిబ్బంది తో కలిసి డెక్కన్ టోల్ ప్రాజా మునిపల్లి వద్ద మద్య రాత్రి సుమారు 01.30



గంటలసమయంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి జిల్లా మీదుగా మహారాష్ట్ర వెలుతున్న 1.ఎరుపు రంగు గల బ్రీజ కారు నెంబర్ ,2 మహేంద్రా బోల్లేరో కారు ఓఆర్ 02ఎఐఎం 5025 గల వాటిని ఆపి తనిఖీ నిర్వహించగా 130 ప్యాకెట్ల ఎండు గంజాయని గుర్తించడం జరిగింది. దాని విలువ సుమారు రూ. 1.30 కోట్లు ఉంటుంది. నిందుతులను అదుపులోకి తీసుకొని వివరాలు అడిగి తెలుసుకోనగా గంజాయ సరపరాదారుడు రాజ్ కుమార్ చెప్పిన విదంగా చంద్రగిరి గంజామ్ జిల్లా ఓరిస్సా రాష్ట్ర నుండి గంజాయి అక్రమ రవాణా చేస్తూ మహారాష్ట్రంలోని మాలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్, నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ అనాలసీస్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు సిబ్బంది క్రూస్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లలో ప్రవేశించిన పేదలు

### విద్యుత్‌ను నిలిపివేసిన అధికారులు





**ప్రజాపక్షం, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని గత కొన్ని నెలలుగా చేస్తుండటంతో ఎవరూ స్పందించకపోవడంతో బుధవారం నిరుపేదలు డబుల్ బెడ్రూంలో ప్రవేశించారు. విషయం తెలుసుకున్న అధికారులు డబుల్ బెడ్రూం వద్దకు చేరుకున్నారు. డబుల్ బెడ్రూంలో ప్రవేశించిన వారితో మాట్లాడుతూ సంబంధిత అధికారుల సూచనల మేరకు డబుల్ బెడ్రూంలను పంపిణీ చేయడం జరుగుతుందని ఇలా చేయడం సరికాదని సూచించారు. విద్యుత్‌ను నిలిపివేయడంతో డబుల్ బెడ్రూంలో ప్రవేశించిన వారందరూ అధికారులు గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తున్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేసే వరకు తమ పోరాటం ఆగదని సీపీఎం పార్టీ నాయకులు తెలుపుతున్నారు.

## అపరిచితుల ఫోన్ కాల్స్ నమ్మవద్దు

### కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్



**ప్రజాపక్షం/కొండపాకః** కొండపాక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు మహిళల రక్షణ, షీ టీమ్ విధులు, ర్యాగింగ్, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీ టీమ్ బృందం పాల్గొని అపరిచితుల ఫోన్ కాల్స్ నమ్మవద్దని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి పెట్టాలన్నారు.మహిళల భద్రత మా బాధ్యత అని చెప్పారు.ఏదైన ఇబ్బంది ఎదురైతే డయల్ 100, షీ టీమ్ నంబర్ 8712667343 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఏఎస్ఐ సువర్ణ, ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ బాలిక మృతి



**ప్రజాపక్షం/కొండపాకః** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో బాలిక మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుకునూర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన మల్లం అయిలయ్య కుమార్తె మల్లం మేఘన ఈనెల ఆరొవ తేదిన మధ్యహ్న సమయంలో ఇంటి నుండి స్కూల్‌కు వెళ్తుండగా రోడ్డు దాటుతున్న క్రమంలో మేఘనను ద్విచక్ర వాహనం ఢీకోట్టగా తలకు తీవ్రగాయాలు కాగ చికిత్స నిమిత్తం ములుగు మండలంలోని లక్ష్మ క్కపల్లిలోని ఆర్విఎం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషయంగా ఉండడంతో హైదరాబాద్‌లోని యశోదా ఆసుపత్రికి తరలించారు.

## కొబ్బరి చెట్టుపై పిడుగు చెలరేగిన మంటలు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కొబ్బరిచెట్టుపై పిడుగు పడి మంటలు చెలరేగిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బుదవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కోనేటి సోమయ్య ఇంటి ఆవరణలో కొబ్బరిచెట్టుపై పిడుగు పడడంతో మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. మంటలు అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## సాంస్కృతిక పోస్టర్ ఆవిష్కరించిన డిపిఆర్ఓ శ్రీనివాస్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి డిపిఆర్వో కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడుగా విధులు నిర్వహిస్తున్న వాగ్గేయ కారుడు మైస ఎర్రన్న ఈ నెల 26న ఆదివారం ఉదయం 11 గంటలకు హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రంలో 40 మందిపైగా రచయితలకు సంబంధించిన 150 గేయాలను సాహిత్యం చూడకుండా ఏకధాటిగా వేదికపై ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసే విశిష్ట కార్యక్రమంగా ఇది నిలుస్తుందని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ సంగీత కార్యక్రమాన్ని వీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు స్వప్, రవి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వార్డు కమిటీల ఎన్నిక



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపలి మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ వార్డ్ కమిటీలు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డీ, బిఅరెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ల ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఖాసీంపల్లి 13వ వార్డ్ అధ్యక్షులుగా మామిడి కుమార్, జంగేడు 14వ వార్డ్ అధ్యక్షులుగా దొంగల రమేష్, 01వ వార్డ్ అధ్యక్షులుగా జాడి అశోక్, 02వ వార్డ్ అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్, 15వ వార్డ్ అధ్యక్షులుగా నోముల అశోక్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలొ అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్దన్, పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ యాదవ్, మాజీ మున్సిల్ చైర్మన్స్ సెగ్గం వెంకటరాణి సిద్దు, బండారి రవి, 13వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి బిబి చారి, 14వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ దార పూలమ్మ, కో ఆప్షన్ మెంబెర్ దొంగల ఐలయ్య, 02వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆకుదారి మమత రాయమల్లు, జిల్లా సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి జనార్దన్ రెడ్డి, పోలవేణి అశోక్ ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తోట వెంకటమ్మకు సిపిఐ, ఎస్టీయూ, జర్నలిస్టు సంఘాల నివాళి



**ప్రజాపక్షం/నడికుడ :** టీయూడబ్ల్యూజే హన్మకొండ జిల్లా జనరల్ సెక్రటరీ, ప్రజాపక్షం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ తోట సుధాకర్ తల్లి తోట వెంకటమ్మ ఈ నెల 5న అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి స్వగ్రామమైన నడికుడ మండలం చౌట్ పర్తి గ్రామంలో పెద్ద కర్మ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు సీపీఐ,మహిళా సమాఖ్య, ఎస్టీయూ, అయిప్సో, టీఎన్జీవో, టీయూడబ్ల్యూజే నాయకులు తోట వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట వెంకటమ్మ మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. సుధాకర్ సోదరులను,కుటుంబాన్ని పరామర్శించి వారి మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి,ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు భీమనాధుని రవి, ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య,హనుమకొండ జిల్లా అధ్యక్షులు కామగోని రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు,పలువురు జర్నలిస్టులు నాయకులు వల్లాల వెంకటరమణ,గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్,కంకనాల సంతోష్, బుచ్చి రెడ్డి,కోదాటి గోపి, చెరుకు సుధాకర్,ఏ.రమేష్,టీఎన్జీఓ నాయకులు ఎంత. మురళీధర్ రెడ్డి,సిపిఐ వరంగల్, హనుమకొండ జిల్లాల నాయకులు,పలువరు సీనియర్ జర్నలిస్టులు విష్ణువర్దన్, సాయిరాం,ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## బిసి రిజర్వేషన్లు అమలయ్యేదాక పోరాటం ఆగదు




**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిపే దాకా ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని, కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హెచ్చరించారు. బుధవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సిపిఐ బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాస్తారఖో, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ శాసనసభలో బీసీ రిజర్వేషన్ పై ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించి ఆరు నెలలు దాటిన పట్టించుకోకపోవడం బిసిలను అవమానపరచడమేనన్నారు. రాష్ట్రంలోని బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే శక్తి లేకపోతే రాజీనామా చేయాలన్నారు. ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీల బిసి సంఘాల ప్రతినిధులతో ప్రధానమంత్రి దగ్గరికి రాష్ట్రపతి దగ్గరికి తీసుకెళ్తానని చేసిన వాగ్దానం ఏమైందన్నారు. జీవో 9 పై హైకోర్టులో పిటిషన్ వేసిన రెడ్డి జాగృతికి చెందిన బుట్ట మాధవరెడ్డిని తో పాటు బిసి ద్రోహులకు తగిన గుణపాఠం తప్పదన్నారు. బిసి వ్యతిరేక విధానాలను విడనాడకపోతే వారికి పుట్టగతులుండవని హెచ్చరించారు. బిసిలకు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం లభించే వరకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడి పోరాడుతామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి ప్రసంగిస్తూ రాజ్యాధికారం కోసం బిసిలు ఐక్యంగా పోరాడాలని బిసి పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా నాయకులు దండులక్ష్మ ణ్, గన్నారపు రమేష్, గుండె బద్రి, సంగీ ఏలేంధర్ బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలభోజు వెంకన్న, బిసి హక్కుల సాదన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓర్సు రాజు, సిపిఐ సమితి సభ్యులు ఎండి అక్బర్‌పాషా, సుంకరి భవాని, యాకాప్ర చారి,దస్రు బిసి హక్కుల సాదన సమితి నాయకులు చిట్యాల సువర్ణ, పరికరాల రమేష్, నల్లతీగల కుమార్, రాజేందర్, రమేష్, ప్రభాకర్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సుధాకర్ రెడ్డికి ప్రగాఢ సానుభూతి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని రామచంద్ర గూడెం గ్రామానికి చెందిన, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు, కొత్త సుధాకర్ రెడ్డి, మంగళవారం కరెంట్ షాక్ తో మృతిచెందగా, జనగామ జిల్లా పాల ఉత్పత్తి దారుల, సహకార సంఘం అధ్యక్షులు, కాసారపు ధర్మారెడ్డి, జనగామ జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఉపాధ్యక్షులు దామెర నాగరాజు, వారి కుటుంబాన్ని పరామర్శించి, సుధాకర్ రెడ్డి ముతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ, సుధాకర్ రెడ్డి హఠాత్తుగా కరెంటు షాక్ తో మరణించడం, వారి కుటుంబానికి, పాలవుత్పత్తిదారుల, సంఘానికి, రైతులకు ఎంతో బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, కొర్రముల శ్రీనివాస్, డైరెక్టర్, సాదం రమేష్, లింగాలఘణపురం, బండ్లగూడెం, పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు, మేడ తిరుమల్లయ్య, దయాకర్ రెడ్డి, సూపర్ వైజార్, పల్ల వెంకట్ రెడ్డి, లింగాల ఘణపురం, వేతన కార్యదర్శి, ఏదునూరి శ్రీశైలం, రైతులు, వివిధ గ్రామాలఅధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు, తీగారం, వల్మిడి గ్రామాలలో సొసైటీ ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఈ కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు రూ.2389, అలాగే సాధారణ రకం సీ గ్రేడ్ వరికి రూ.2369 చొప్పున చెల్లింపు జరుగనుందని వివరించారు. రైతులుఎలాంటి మధ్యర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వంచే ప్రతి రైతు కుటుంబానికి మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు. రంగానికి బంగారు యుగం మొదలైందని, రైతుల శ్రమ ఫలించే రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌లు మార్కెట్ చైర్మన్ తహశిల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో రవీందర్, ఏడీఏ పరుశురాం నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండల కాంగ్రెస్ అద్యోఉడు కుమారస్వామి, నాయకులు సత్యనారాయణరెడ్డి, రణదీర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని కామరెడ్డిగూడెంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర (ఎమ్ఎస్పీ)ప్రకారం ఈ కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వరికి క్వింటాళుకు రూ.2389, అలాగే సాధారణ రకం (సీ గ్రేడ్) వరికి రూ.2369 చొప్పున చెల్లింపు జరగనున్నదని వివరించారు. ప్రతి రైతుకు సమయానికి చెల్లింపులు జరిగేలా వ్యవస్థను పటిష్టం చేస్తున్నామన్నారు. రైతు సంతోషంగా ఉండడమే ప్రభుత్వ అభివృద్ధికి మూలమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, ఐకేపీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానిక నాయకులు,మండల, గ్రామ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ.31.64 లక్షలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఆలయ ఈఓ మహేష్ ఆధ్వర్యంలో దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవస్థానం ప్రధానాలయంతో పాటు అనుబంధ ఆలయాలలో భక్తులు సమర్పించిన హుండీ కానుకల ద్వారా 4 నెలల 12 రోజులకు గాను రూ.31,64,858 లక్షల హుండీ ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ పరిశీలకులు నందనం కవిత, ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ యూనియన్ బ్యాంక్, ఆలయ సిబ్బంది, కరీంనగర్ చెందిన శ్రీ వల్లి సేవా ట్రస్ట్ సభ్యులు, హైదరాబాద్ కు చెందిన నరసింహా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు) కొడకండ్లలో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని మండల వైద్యాదికారి హరికృష్ణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్ట్ ఎటాక్‌కు గురై అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను తిరిగి బ్రతికించడానికి ఈ సీపీఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మి దిలీప్‌కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైన్స్ షాపు కోసం దరఖాస్తు



**ప్రజాపక్షం/తొర్రూరు :** తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పెద్దవంగర మండలంలో వైన్స్ షాపు కోసం శ్రీనివాస వైన్స్ నిర్వాహకులు భూసాని విజయ్‌కుమార్, సోమ సురేందర్‌రెడ్డి, గాజుర్ల రవి, భూసాని రమేశ్, అంకతి శ్రీనివాస్‌లు బుధవారం దరఖాస్తు చేసుకున్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకా వేయించుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ:** పశువులకు గాలికుంటు వ్యాధి సోకుండా పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి టీకా వేయించుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్ మురళీదర్‌రావు రైతులకు సూచించారు. గురువారం పలు చోట్ల గాలికుంటు వ్యాధి టీకా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోజాతి, గేదజాతికి ఏడవ విడత ఉచిత గాలికుంటు వ్యాధి టీకా ఇవ్వడం జరుగుతుందన్నారు.మొదటి రోజు 23 క్యాంపులు ఏర్పాటు చేసి 522 మంది రైతులకు సంబందించి 5వేల 748 టీకాలు వేయడం జరిగిందన్నారు. 2025 అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు నెల రోజుల పాటు ఈ టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నాలుగు నెలలు నిండిన పశువులన్నింటికి గాలికుంటు టీకా ఇప్పించాలన్నారు. పశువులకు వ్యాధి సోకుండా ఉండాలంటే ఏడాదికి రెండు సార్లు తప్పనిసరిగా టీకా వేయాలన్నారు. పశువులకు ఈ వ్యాధి సోకితే ఉత్పత్తి, పునరుత్పత్తి నిలిచిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతారని పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. కాలిలో పుండ్లు ఏర్పడి వ్యవసాయ పనులకు సహకరించే అవకాశం ఉండదన్నారు. 2030 వరకు గాలికుంటు వ్యాధిని పశువులతో సమూలంగా పారద్రోలేందుకు రైతాంగం సహకరించాలని, జంతు సంబందిత ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఎగుమతితో మంచి ధర పలకటం ఉంటున్నందున రైతులు ఆమూల్యమైన పశుసంపద కాపాడుకునేందుకు ఈ సువర్ణ అవకాశం తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ దేవేందర్, పశు వైద్య అధికారులు డాక్టర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గాలికుంట వ్యాధి నివారణ టీకాను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళిధర్ రావు వేశారు. బుధవారం జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఆవులు, గేదెలు, బర్రెలకు గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆసీఫా ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. మురళీధర్‌రావు, డిస్ట్రిక్ అసిస్టెంట్ డైరక్టర్ డా.దేవేందర్ హాజరై పశువులకు టీకాలు వేసి పశువుల హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించడం జరిగింది..

## ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసే తనిఖీ బృందాలను విరమించుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు:**ప్రభుత్వఉపాధ్యాయులతో ఏర్పాటు చేసే తనిఖీ బృందాలను విరమించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఉపాధ్యాయ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల అధ్యక్షుడు నాగమల్లయ్య అధ్యక్షత వహించగా మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పాఠశాలల తనిఖీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 168 బృందాలను ఏర్పాటు చేయడంతో 1473 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాలలకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిశీలనాధికారులు, విద్యాధికారులు, ఉప విద్యాధికారులు, జిల్లా శాఖ అధికారులు శాశ్వత ప్రాతిపదికన నియమించకపోవడంతో పాఠశాలల పరిశీలన రోజురోజుకు తగ్గిపోతుందన్నారు. పాఠశాలల పరిశీలన బృందాల పేరుతో పని చేస్తున్న ఉపాధ్యాయులతో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా బోధన చేసే ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందే పరిస్థితి ఉండదన్నారు. ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, ఎండి.రఫీ, చైతన్య, శంకర్, రాధాదేవి, మల్లయ్య, యాకేందర్, సమత, మహేందర్, మహేశ్, పల్లవి, మమత, విజయ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం

### జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారమని జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు.బుధవారం జాతీయ జంతు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని పశువైద్య శాలలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి రాజబాబు పర్యవేక్షణలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డితో కలిసి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని,పశువుల పాలఉత్పత్తి, ప్రజనన సామర్థ్యం తగ్గించడమే కాకుండా రైతులకు ఆర్థిక నష్టాలను కల్గిస్తుందని అన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకా వేయించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపడవచ్చుని అన్నారు.దీనిన దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతు సమయానుసారంగా టీకాలు వేయించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పశు ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతనిస్తుందని పశువుల ఉత్పత్తి సామర్థ్యం రైతుల సంక్షేమం కోసం నిరంతరం టీకా కార్యక్రమాలను నిర్వహిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రారంబోత్సవ కార్యక్రమంలో భాగంగా 185 ఆవులు,ఎద్దులు,65 గేదెలకు వ్యాక్సిన్ చేసామని వైద్యుడు రాజబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఆలయ భూములను కాపాడాలి



**ప్రజాపక్షం/జనగామ:**ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, భూముల్ని కాపాడడం జరగాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం జనగామ కలెక్టరేట్‌లో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో గల ఆలయాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, దేవాదాయ శాఖ జాయింట్ కమీషనర్ రామక్రిష్టారావులతో కలిసి దేవాలయాల కమిటి ఛైర్మన్లు, ఈఓలు, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. జీడికల్ రామచంద్రస్వామి ఆలయం, చిల్పూర్‌లోని బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం, స్టేషన్‌ఘనపూర్లోని తరుమలనాథ స్వామి ఆలయం, నవాబుపేటలోని లక్ష్మి నర్సింహ్మా స్వామి, జఫర్‌గడ్‌లోని లక్ష్మి నర్సింహ్మాస్వామి ఆలయాల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 10 న జరిగే జీడికల్ లక్ష్మి నర్సింహ్మా స్వామి కళ్యాణాన్ని పురష్కరించుకొని తగు ఏర్పాట్లు చేయాలని, సిసి రోడ్డు వేయడం, ల్యాండ్ లెవలింగ్, జంగిల కటింగ్, మొక్కలు నాటడడం వంటివి చేయాలన్నారు. భక్తులు ఉండేందుకు రూంలు నిర్మాణం చేయాలని, కోదండరామస్వామి గుడిలో కోతుల బెడద నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పెండ్యాల లక్ష్మి నర్సింహ్మాస్వామి దేవస్థానంకు రోడ్, విద్యుత్ సదుపాయాలు కల్పించాలన్నారు. దేవస్థానాల పేరు మీద ఉన్న అన్ని భూములపై సర్వే చేసి రికార్డు పక్కాగా ఉండేటట్టు చూడాలని, హద్దులు నిర్ణయించి పెన్సింగ్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ దేవాయల భూములపై త్వరగా సర్వే చేయిస్తామని, ఎండోమెంట్ అధికారులతో కోఆర్డినేషన్ చేసుకొని హద్దులు నిర్ణయిస్తామని, తహాశీల్దార్లకు ఆ బాధ్యత అప్పగిస్తామన్నారు. ఈ సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓలు గోపిరాం, వెంకన్న, స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్, లింగాలఘనపురం, జఫర్‌గడ్, రఘునాథపల్లి తహాశీల్దార్లు, జీడికల్, చిల్పూర్ దేవస్థానం ఛైర్మన్లు, ఈఓలు పాల్గొన్నారు.

## ఏసిరెడ్డి కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి భూమి త్యాగం చేసి పట్టణానికి దూరంగా ఏసిరెడ్డి నగర్‌లో ఉంటున్న డబుల్ బెడ్‌రూం ఏసిరెడ్డి నగర్ ఏరియాను విస్మరించకుండా మౌళిక వసతులు డ్రైనేజీ, సిసి రోడ్లు, విద్యుత్ స్థంబాలు అమర్చి ఆదుకోవాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఏసిరెడ్డి నగర్ గుడిసెవాసుల త్యాగం వలనే నేడు సుందరమైన జిల్లా కలెక్టరేట్ రూపుదిద్దుకుందన్నారు. కలెక్టరేట్‌లో ఉండే అధికారులు గుడిసెవాసుల సమస్యలపై స్పందించాలని, ఏసిరెడ్డి నగర్ వాసుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సిసి రోడ్లు లేకపోవడం, డ్రైనేజీ లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారని, దోమలు, పందుల గోలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణానికి సుమారు మూడు కిలో మీటర్ల దూరంలో ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నామని, అక్కడ సరియైన వసతులు లేకపోవడంలో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమీషనర్ మహేశ్వర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇర్రి ఆహోల్య, జిల్లా కమిటీ సభ్యులు బోడిద గోపి, విజయేందర్, బిట్ల గణేష్, గంగారపు మమేందర్, బూడిద ప్రశాంత్, పల్లెర్ల లలిత, పందిళ్ల కళ్యాణి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## సేవా తరుణి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు లయన్స్ క్లబ్ సభ్యురాలు రేణుకారెడ్డి కోరిక మేరకు 22మంది విద్యార్థిని, విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం యాకస్వామి మాట్లాడుతూ ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఎంస్ ఇన్‌చార్జ్ టి.కుమారస్వామి, క్లబ్ సెక్రటరీ కూన పద్మావతి, రేణుకారెడ్డి, ఉమారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ ఉమ్మడి బిసి జెఎసి జిల్లా కమిటీ నియామకం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్మకొండ నయీమ్ నగర్‌లో బుధవారం బిసి జెఎసి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్లుగా దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మెలా శోభారాణి, కోఆర్డినేటర్ గా తంగళ్ళపల్లి రమేష్, గాజు యుగేందర్ యాదవ్ లను ఎన్నుకున్నట్లు బిసి జెఎసి చైర్మన్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు. 18న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయండి బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఏర్పడ్డ బిసి జెఎసి ఆధ్వర్యంలో ఈ నేల 18న నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బిసి జెఎసి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, బస్సులు, ప్రైవేట్ వెహికిల్స్ బిసి జెఎసి ఇచ్చిన బంద్ లో పాల్గొని బీసీ రిజర్వేషన్ల సాధనకై తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో మెరిసిన జనగామ మైనార్టీ విద్యార్థి

**ప్రజాపక్షం/జనగామ:** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జనగామ మైనార్టీ విద్యార్థి తన ప్రతిభ కనబర్చారు. విద్యార్థిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అభినందించారు. మహబూబాబాద్ జిల్లా కోమ్ములవంచలో ఇటీవల 69వ ఎస్‌జిఎఫ్ఐ పోటీఓ టిఎంఆర్ఐఈఎస్ జూనియర్ కళాశాల బాలుర పోటీ3ల్లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి కార్తీక్ బంగారు పథకాన్ని సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ప్రతిభ కనబర్చిన కార్తిక్‌తో పాటు కళాశాల పిడి జె రాజును కలెక్టర్ అభినందించారు

# ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/గూడూరు;మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామ పరిధిలోని తోట దస్రు తండా గ్రామానికి చెందిన జరుపుల ఆశి అంబలి నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ ఆకుటుంబానికి 50 కేజీల బియ్యం అందించి ఆర్థిక సహాయం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడుడే గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంటుందని ఆపదలో ఉన్న వారికి తప్పకుండా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు రాంజీనాయక్ అంగోత్ రవి చక్రు రవీందర్ బాలు గ్రామ యువత జలంధర్జగన్ కళ్యాణ్ వీరన్నపాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఊకల్ విద్యార్థిని

ప్రజాపక్షం/రాయపర్తి:మండలంలోని ఊకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దీకొండ మయూరి వరంగల్ ఓ సిటీలో జరిగిన అండర్ 17 వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్‌ఛార్జి ఎంఇఒ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 18, 19, 20 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థిని మయూరిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలోపిఇటి రామ్మూర్తి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన రామనర్సమ్మ ఇటీవల మృతిచెందింది. బుధవారం బాధిత కుటుంబాన్ని గ్రామానికి చెందిన కనరబోయిన రాజుయాదవ్ పరామర్శించి 50 కిలోల బియ్యం, 5 లీటర్ల నూనె క్యాన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో చిక్కుడు శ్రీనివాస్, ముద్రబోయిన ఉప్పలయ్య, ముద్రబోయిన రమేష్, అన్నెపు వెంకన్న, వశపాక ప్రశాంత్, సుంకరబోయిన మొగిలి పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన నాయకులు

ప్రజాపక్షం/జనగామటౌన్: మండలంలోని ఎల్లంల గ్రామానికి చెందిన చింత చంద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా మాజీ శాసనసభ్యులు, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు చంద్రయ్య పార్థీవదేహానికి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటి మెంబర్ బక్క శ్రీనివాస్ నివాళులు అర్పించడం జరిగింది.

# కాకతీయ హైస్కూల్లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



ప్రజాపక్షం/చిట్యాల:భారతదేశ 11వ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ విద్యార్థులతో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారతదేశానికి ప్రపంచ దేశాలలోనే పేరు తీసుకువచ్చారని, దేశ రక్షణ కోసం పృథ్వీ నాగ్ లాంటి క్షిపణులను తయారు చేసిన రూపశిల్పి సైంటిస్ట్ భారతరత్న అని కొనియాడారు. కలాంకు విద్యార్థులు అంటే చాలా ఇష్టమని అందుకే అతడు విద్యార్థులతో కలలు కనండి కలలను సహకారం చేసుకోండి అలాగే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు బోధించేవాడని తెలిపారు. విద్యార్థులందరూ అబ్దుల్ కలాం ఆశయా మార్గంలో నడవాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల డైరెక్టర్ పరిహీన్ అజ్మీ, ఉపాధ్యాయులు రమాదేవి, మానస,రేణుక,చందర్,విజయేందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక



ప్రజాపక్షం/వేలేరు : ములుగులో జిల్లా జాకారంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14 బాల,బాలికల విభాగంలో జరిగిన కబడ్డి పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చిన వేలేరు మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎస్ రోహన్,ఎల్ నందిని రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు ఎంపికై ఈనెల 16,17,18 తేదీలలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో జరిగే పోటీలలో గెలుపొంది పాఠశాలకు,మీతల్లి దండ్రులకు,గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని అలాగే మీ నిజ జీవితంలో రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని విజేతలై అత్యున్నత స్థాయిలో ఉండి ఆదర్శవంతమైన జీవితాలను గడుపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సత్యయ్య,ఫిజికల్ డైరెక్టర్ (పిడి) పి సునీల్ పాఠశాల సిబ్బంది ఎస్ రోహన్,ఎల్ నందినిని అభినందించారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రజాపక్షం/పాలకుర్తి: నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం రూ.30కోట్ల నిధులు కేటాయించడంతో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి చిత్రపటాలకు మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, కుమార్, దేవేందర్, కిషన్, మణెమ్మ, భాస్కర్, యాకూబ్, బాలాజీ, సురేష్, బాలు, సోమన్న, రవీందర్, మల్లేష్, పాల్గొన్నారు.

# నేడు వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాపక్షం/జనగామటౌన్: నేడు మండలంలోని వెంకిర్యాల, గానుగుపహాడ్, ఎర్రగొల్లపహాడ్, వడ్లకొండ, పెద్దపహాడ్ గ్రామాలలో ప్రజాప్రభుత్వం ఆధ్వర్యంలో పీఏసీఎస్, ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎంసీ, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజానిధులు, రైతులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/జనగామటౌన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025–26 విద్యాసంవత్సరానికి గాను మిగిలిన సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా సమన్వయ అధికారి పి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల అక్టోబర్ 16, 17 తేదీలలో సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తును జనగామ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, జేసీ బాయ్స్ నందు సమర్పించాలన్నారు. పరీక్ష రాసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పరీక్ష రాయని వారికి కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో కేటాయించడం జరుగుతుందన్నారు.

# ట్రైన్ నుంచి జారిపడి యువకుడి మృతి

ప్రజాపక్షం/జనగామటౌన్: ట్రైన్ నుంచి జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. జీఆర్పీహెచ్‌సీ ఉపేందర్, జీఆర్పీపీసీ నరేష్‌యాదవ్, ఆర్పీఎఫ్ ఎస్సై క్రిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సుభాష్‌నగర్‌కు చెందిన కట్కోజుల కళ్యాణ్‌కుమార్(20) అను యువకుడు పెంబర్తి రైల్వే స్టేషన్ సమీపంలో పటేల్‌గూడెం క్రాసింగ్‌గేట్ వద్ద సికింద్రాబాద్ వైపు వెళ్లే గుర్తు తెలియని ట్రైన్ నుంచి పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారన్నారు. సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి జనగామ ఏరియా ఆస్పత్రిలో మృతదేహాన్ని భద్రపరచామని కుటుంబ సభ్యులకు సమాచారమివ్వడం జరిగిందన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



ప్రజాపక్షం/రాయపర్తి: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి శృతి అన్నారు. బుధవారం కాట్రపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశువుల నోరు, గిట్టల మధ్య పుండ్లు రావడంతో పాటు జ్వరం ఉండటం గాలికుంటు వ్యాధి లక్షణాలు అన్నారు. వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. వ్యాధి పశువులకు రావడం కంటే ముందుగానే నివారణ టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిబి ముక్త్‌భారత్‌లో మహేందర్ రెడ్డి

ప్రజాపక్షం/గోవిందరావుపేట:టిబి ముక్త్ భారత్ లో భాగంగా నిక్షయ్ మిత్ర ద్వారా టిబి వ్యక్తులకు పోషకాహార కిట్స్ అందించడానికి టిబి ప్రోగ్రాం స్టేట్ కన్సల్టెంట్ మహేందర్ రెడ్డి జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్ ములుగు జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ శబరిష్ కలిసి ప్రభుత్వేతర సంస్థల ద్వారా న్యూట్రిషన్ కిట్స్ అందించాలని కోరారు జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ శబరిష్ స్పందిస్తూ టిబి కలిగిన పిల్లలకు తానే న్యూట్రిషన్ కిట్స్ అందజేస్తానని మిగిలిన టిబి వ్యక్తులకు ఇతర ప్రభుత్వేతర ప్రభుత్వ సంస్థల ద్వారా సహాయాన్ని అందజేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో టిబి నియంత్రణ కార్యక్రమ రాష్ట్ర కన్సల్టెంట్ మహేందర్ రెడ్డి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ పాల్గొన్నారు.

# బిసి బంద్‌కు సన్నాహాలు

బిసినాయకులు పెద్దకాసు కుమారస్వామి కట్లవిష్ణు




ప్రజాపక్షం/గూడూరు;ఈనెల 18 శనివారం జరిగే తెలంగాణ బందును విజయవంతం చేసేందుకు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో సన్నాహాలు ఘురూ అయ్యాయి.ఇందులో భాగంగా బుధవారం గూడూరు మండల కేంద్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ పై హైకోర్టు సాక్షి గా జరిగిన కుట్రకు వ్యతిరేకంగా ఈ నెల 18 న జరిగే తెలంగాణ బందును చాయ్‌తో చర్చి కార్యక్రమంలోబిసి జెఎసి నాయకులు పాల్గొన్నారు.ఈసందర్భంగా నాయకులు కుమారస్వామి కట్ల విష్ణు మాట్లాడుతూ హైకోర్టులో తెలంగాణ బిసిలకు జరిగిన అన్యాయాన్ని ఎండగడుతో ఈనెల 18 న తేదీన పిలిపించిన తెలంగాణ బందును ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.ఈసందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని చాయ్ కొట్టు బస్టాండ్ గుంపులుగా బిసిఅవగాహన కోసం బందును విజయవంతం చేయాలని ప్రతి ఒక్క బిసికార్యకర్త పని చేయాలనిపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోబిసినాయకులు పాల్గొన్నారు.




నర్సంపేట : ఈనెల 18న జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని బిసి రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి అన్నారు. బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, బిసి జేఏసి కో చైర్మన్ దాసు సురేష్ ఆదేశాల మేరకు నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈబంద్‌లో బిసిలందరు పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు కదారి రాజు యాదవ్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు రామగిరి వీరేందర్, నర్సింహా, రిక్షా సంఘం నాయకులు, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం



ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు;మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పెగడపల్లి సమీపంలోని బంగారుకుంట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు.బోల్లేరా ట్రాక్టర్ రెండు ఢీకొనడంతో ప్రమాదం చోటు చెసుకుంది.ఈ ప్రమాదంలో కర్లగండి గ్రామానికి చెందిన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటన గురించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అప్రమత్తమైన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా గూడూరు సీఐ సూర్యప్రకాశ్‌తో పాటు కొత్తగూడ కే రాజుకుమార్ సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలిస్తున్నారు